SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 21 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | శనివారం 11-04-2026


## వైఎస్సార్ జీవితకాలం వ్యతిరేకించిన బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా ఎలా మారారు

### జగన్ 'మావిగన్ జోకర్'గా మిగిలారు: షర్మిల

- వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసి, సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్.. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
- జగన్ కేవలం వైఎస్సార్ పేరును ఉపయోగించుకున్నారో తప్ప, ఆయన ఆశయాలకు వారసుడు కాలేకపోయారని విమర్శించారు.



వైసీపీ అధినేత, తన సోదరుడు జగన్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసి, సొంతానికి ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్.. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలిపోయారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## ప్రతి నేతన్నకూ 'ఉచిత విద్యుత్' అందాల్సిందే



రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

- ఉచిత విద్యుత్ తో నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు
- మగ్గం నేతన్నలకు రూ.720 లు, మరమగ్గం నేతన్నలకు రూ.1,860లు ఆదా
- ఈ నెల 15వ వరకు ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తుల స్వీకరణకు గడువు

విజయవాడ : అర్హులైన ప్రతి నేతన్నకూ ఉచిత విద్యుత్ ఫలాలు అందించాల్సిందేనని, ఇందుకు విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారులు సమన్వయంతో మిగతా 2లో

## ప్రజలకు నేనున్నాననే భరోసా ఇచ్చిన క్షణాలవి

### అల్లూరి జిల్లాలో బాలికల మృతి పట్ల వైయస్ జగన్ సంతాపం

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్రను గుర్తుచేసుకున్నారు.
- రాష్ట్ర గతిని మార్చేసిన ఆ ఘట్టానికి నేటితో 23 ఏళ్లు నిండాయి.
- ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడానికి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఆ పాదయాత్ర.. చరిత్రనే తిరగరాసిందని జగన్ పేర్కొన్నారు.



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి, మిగతా 2లో

## మావిగన్ పై చంద్రబాబు అండ్ కో పిల్లిమొగ్గలు



- ఎందుకు వ్యతిరేకమో చెప్పలేక వ్యక్తిత్వ హననం
- వైయస్సార్సీపీ నాయకులపై వ్యక్తిగత దూషణలు
- మావిగన్, వాటికన్ అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర
- సంబంధం లేదని తెలిసినా సంతకాల సేకరణ అంటూ విష ప్రచారం

మావిగన్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో స్పష్టంగా చెప్పుకోలేక చంద్రబాబు సహా కూటమి నాయకులు పిల్లి మొగ్గలు వేస్తున్నారని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మావిగన్ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కూటమి నాయకులు మిగతా 2లో

## నా జన్మ ధన్యమైంది.. అమరావతిని ఇక ఏ సైకో ఆపలేడు

- నీలాంటి సైకోలు వెయ్యి మంది అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు: జగన్ పై చంద్రబాబు ఫైర్
- రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే పట్టాదారు పాసుపుస్తకాలను కరెన్సీ నోట్లు తయారు చేసే టెక్నాలజీతో రూపొందించామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.
- గురువారం బాపట్ల జిల్లా సూరేపల్లి గ్రామంలో నిర్వహించిన మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
- ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.
- పట్టాదారు పాసుపుస్తకాలను అందుకున్న రైతుల కళ్లలో ఆనందం చూసి.. తన జన్మ ధన్యమైందన్నారు.
- కూటమి ప్రభుత్వంలో అందించిన సుపరిపాలనతో 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు.
- ఇకపై ప్రతి నెలా 9వ తేదీన ఒక ప్రాంతంలో రైతులకు పాసు పుస్తకాలు అందిస్తామని సీఎం మాటిచ్చారు.

2027 మార్చి నాటికి కోటి 12 లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు

అమరావతి మనందరి రాజధాని

అధికారులకు క్లాస్.. అభివృద్ధిపై ఫోకస్

వేమూరుకు వరాల జల్లు




రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే పట్టాదారు పాసు పుస్తకాలను కరెన్సీ నోట్లు తయారు చేసే టెక్నాలజీతో రూపొందించామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం బాపట్ల జిల్లా సూరేపల్లి గ్రామంలో నిర్వహించిన మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పట్టాదారు పాసుపుస్తకాలను అందుకున్న రైతుల కళ్లలో ఆనందం చూసి.. తన జన్మ ధన్యమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో అందించిన సుపరిపాలనతో 21 నెలల్లోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. మిగతా 2లో

## పర్యాటక పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్



- రూ. 500 కోట్ల పెట్టుబడితో ఆలివ్ గ్రూప్‌తో ఎంఓయూ..మూడేళ్లలో 2000 కొత్త గదుల నిర్మాణానికి బీజం...రాష్ట్ర హాస్పిటాలిటీ రంగానికి సరికొత్త ఊపు
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏపీ టూరిజం అభివృద్ధికి మంత్రి దుర్గేష్ మాస్టర్ ప్లాన్!
- దిగ్విజయంగా ముగిసిన మంత్రి దుర్గేష్ రెండు రోజుల ముంబయి పర్యటన

ముంబయి:ఏపీ పర్యాటకంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, మిగతా 2లో

## ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు


- ఒక్క తప్పు చేసినా యుద్ధం మొదలే
- అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఇరాన్ చుట్టూనే ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.



వాషింగ్టన్: అమెరికా నౌకలు, విమానాలు, సైనిక సిబ్బంది ఇరాన్ చుట్టూనే ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఒప్పందం కుదిరేవరకు అమెరికా మిగతా 2లో

## హర్మూజ్ జలసంధి నుంచి వెనక్కి మరలుతున్న నౌకలు


- ఇరాన్, అమెరికా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో మొదట ఇరాన్ హార్మూజ్ జలసంధిని తెరిచింది. కానీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారియి.



ఇరాన్, అమెరికా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం నేపథ్యంలో మొదట ఇరాన్ హార్మూజ్ జలసంధిని తెరిచింది. కానీ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో పరిస్థితులు మిగతా 2లో

## ఇరాన్ మూడు వర్షన్‌లలో ప్రతిపాదనలు పంపింది

- ఇరాన్ మూడు వర్షన్‌లుగా తన 10 పాయింట్ల ప్రతిపాదనలను పంపించిందని, కానీ ఇస్లామాబాద్ వేదికగా ఈ నెల 11న జరగనున్న చర్చలకు ఏది ప్రాతిపదికగా ఉంటుందనే విషయంలో స్పష్టత లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఇరాన్ మూడు వర్షన్‌లుగా తన 10 పాయింట్ల ప్రతిపాదనలను పంపించిందని, కానీ ఇస్లామాబాద్ వేదికగా ఈ నెల 11న జరగనున్న చర్చలకు ఏది ప్రాతిపదికగా ఉంటుందనే మిగతా 2లో

## వారు ఇచ్చిన సూచనలు నా మీద ఉన్న బాధ్యతను మరింత పెంచాయి.



- కోట్ల మంది ప్రేమించే అమ్మ , శ్రీ మాతా మాత అమృతానందమయి, గారి ఆశీస్సులు పొందడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.
- భక్తుడిగా అమ్మవారి ఆశీస్సులు పొందడానికి కేరళ రాష్ట్రంకొల్లం జిల్లాలో సముద్రం తీరానికి దగ్గరగా, ఉన్న వారి ఆశ్రమానికి వెళ్లిన నన్ను ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించి, దేశం, సమాజం, సేవా కార్యక్రమాలు, పేదల అభ్యున్నతి వంటి అనేక ముఖ్యమైన విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం నాకు ఎంతో ప్రేరణనిచ్చింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రేమ, శాంతి, పేదల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తూ కోట్లాది మందిని మిగతా 2లో

## అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు

### 30 ఏళ్ల తాగునీటి కష్టాలకు చెక్..

### ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు..

### ఆనందంగా ఉంది..

- 'ఏదైనా ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ చేపట్టాల్సింది కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు, అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి
- మౌలిక వసతులు మెరుగుపరచి వారి జీవితాలకు భరోసా ఇవ్వాలి
- భవిష్యత్తుపై నమ్మకం కలిగించాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు
- అంతర్వేదిలాంటి పవిత్ర ప్రాంతంలో అభివృద్ధి, ఆధ్యాత్మికతతో కలిసి నడవాలని ఆకాంక్షించారు.
- ఈ పుణ్యభూమి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బలమైన సంకల్పంతో పని చేస్తుందని హామీ ఇచ్చారు.
- గురువారం రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.
- ముందుగా రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు.



'ఏదైనా ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ చేపట్టాల్సింది కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు, అక్కడ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలి. మౌలిక వసతులు మెరుగుపరచి వారి జీవితాలకు భరోసా ఇవ్వాలి. భవిష్యత్తుపై నమ్మకం కలిగించాల'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అంతర్వేదిలాంటి పవిత్ర ప్రాంతంలో అభివృద్ధి, ఆధ్యాత్మికతతో కలిసి నడవాలని ఆకాంక్షించారు. ఈ పుణ్యభూమి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బలమైన మిగతా 2లో

## వైఎస్సార్‌ను గుర్తు చేసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్న బొత్స




- దివంగత మహానేత వైఎస్సార్ గురించి మాట్లాడుతూ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ భావోద్వేగానికి గురయ్యారు.
- వైఎస్సార్‌ను గుర్తుచేసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. అచ్చెన్నాయుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని.. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు మాటలు మాట్లాడుతున్నారంటూ బొత్స మండిపడ్డారు.

దివంగత మహానేత వైఎస్సార్ గురించి మాట్లాడుతూ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ భావోద్వేగానికి గురయ్యారు. విశాఖలో మీడియా సమావేశంలో మిగతా 2లో

## ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు

బలగాలు ఇరాన్ చుట్టూనే ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఏదైనా కారణంతో ఒప్పందం అమలు కాకపోతే మళ్లీ యుద్ధం మొదలవుతుందని, ఒప్పందం కుదరకపోతే ఈ సారి మరింత తీవ్రమైన దాడులు చేస్తామని సూచించారు. ఇరాన్ ఇప్పటికే బలహీనపడిందని..అవసరమైతే పూర్తిగా నాశనం చేస్తామని, గతంలో ఎవరూ చూడని విధంగా ఇరాన్ పై విరుచుకుపడతామని హెచ్చరించారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదని, హర్మూజ్ జలసంధిని తెరవాల్సిందేనని ట్రంప్ స్పష్టం చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి నిప్పులు చెరిగారు. రెండు వారాల తాత్కాలిక యుద్ధ విరామం ప్రకటించిన కొద్ది గంటల్లోనే, ఇరాన్ నిబంధనలను అతిక్రమిస్తే భయంకరమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ 'అమెరికాకు చెందిన అన్ని నౌకలు, యుద్ధ విమానాలు, సైనిక బలగాలు అదనపు ఆయుధ సంపత్తితో ఇరాన్ సరిహద్దుల్లోనే ఉంటాయి. హర్మూజ్ జలసంధిని తెరవకపోతే దాడులు తప్పవని అన్నారు. ఇప్పటికే బలహీనపడిన శత్రువును పూర్తిగా తుడిచిపెట్టడానికి అవసరమైన ప్రతిదీ మా దగ్గర సిద్ధంగా ఉంది. మేము అనుకున్న నిజమైన ఒప్పందం పూర్తిగా అమలు అయ్యే వరకు మా సైన్యం వెనక్కి రాదు' అని పోస్ట్ చేశారు.ఒకవేళ ఏ కారణం చేతనైనా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, అప్పుడు మళ్లీ అసలైన 'షూటింగ్' మొదలవుతుందని ట్రంప్ అన్నారు. అది ఇరాన్ ఇప్పటివరకు చూడని విధంగా అత్యంత శక్తివంతంగా, భారీగా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ దగ్గర అణు ఆయుధాలు ఉండకూడదని, అలాగే హోర్ముజ్ జలసంధిని ఖచ్చితంగా అందరి కోసం తెరిచి ఉంచాలని ట్రంప్ అన్నారు. ప్రస్తుతానికి మా గొప్ప సైన్యం ఆయుధాలను నింపుకుంటూ, విశ్రాంతి తీసుకుంటోందని తెలిపారు. నిజానికి, తమ సైన్యం నెక్ట్స్ విజయం (జశీఅనబవర్) కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని డొనాల్డ్ ట్రంప్ సెటైర్లు వేశారు

## హర్మూజ్ జలసంధి నుంచి వెనక్కి మరలుతున్న నౌకలు

మరోసారి ఉద్రిక్తంగా మారియి. హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనితో జలసంధిని దాటేందుకు వచ్చిన నౌకలు తిరుగుముఖం పట్టాయి. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.అమెరికా, ఇరాన్ దేశాలు కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత పలు నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయి. గ్రీక్‌కు చెందిన బల్క్ క్యారియర్ 'ఎన్‌జే ఎర్త్', లైబీరియా జెండా కలిగిన 'డేటోనా బీచ్' అనే రెండు నౌకలు ఈ జలసంధిని దాటాయి. అదే సమయంలో 'ఏయూఆర్‌ఓయూఆర్‌ఏ' నౌక ఈ జలసంధిని దాటేందుకు సిద్ధమైన సమయంలో ఉద్రిక్తతలు తిరిగి చోటు చేసుకున్నాయి.లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడంతో 250 మందికి పైగా మృతి చెందారు. దీనితో ఇరాన్ హర్మూజ్‌ను మూసివేసింది. దీనితో ముసందమ్ తీరం సమీపంలో ఈ నౌక వెనక్కి మళ్లింది. హర్మూజ్‌ను దాటేందుకు సిద్ధమైన మరిన్ని నౌకలు కూడా వెనుదిరిగినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.

## ఇరాన్ మూడు వర్షన్‌లలో ప్రతిపాదనలు పంపింది

విషయంలో స్పష్టత లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో భాగంగా 14 రోజుల పాటు కాల్పుల విరమణకు అమెరికా, ఇరాన్ అంగీకరించిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ పంపించిన మూడు వర్షన్‌లలో ఒక దానిని చాట్‌జీపీటీ రాసిందని విమర్శించారు. ఇరాన్ నుంచి వచ్చిన మూడు వేర్వేరు ప్రతిపాదనలు గందరగోళాన్ని సృష్టించాయని అన్నారు. మొదట 10 పాయింట్లతో ఒక ప్రతిపాదన పంపించిందని, అయితే అది చాట్‌జీపీటీ రాసినట్లుగా ఉందని జేడీ వాన్స్ అన్నారు. అలాగే పశ్చిమాసియాలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జార్డ్ కుష్నర్‌లకు ఆ ప్రతిపాదనలు అందినట్లు తెలిపారు. వారు వెంటనే వాటిని తిరస్కరించారని వెల్లడించారు.ఇరాన్ ప్రతిపాదనకు సంబంధించి మరో వర్షన్ కూడా వచ్చిందని, అధ్యక్షుడు ట్రంప్ కాల్పుల విరమణ ప్రకటనలో దానినే ప్రస్తావించారని తెలిపారు. ప్రతిపాదనలకు సంబంధించిన మూడో వర్షన్ అయితే ఏమాత్రం అంగీకరించలేనిదిగా ఉందని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారానే మూడో ప్రతిపాదన తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. లెబనాన్ ఘటనను చూపిస్తూ కాల్పుల విరమణ ఒప్పందం విఫలం కాకుండా చూసే బాధ్యత ఇరాన్‌దే అన్నారు.ఇస్లామాబాద్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య తొలి దశ చర్చలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలో అమెరికా బృందం చర్చల్లో పాల్గొంటుంది.

## మావిగన్ పై చంద్రబాబు అండ్ కో పిల్లిమొగ్గలు

దిగజారుడు వ్యాఖ్యలతో వ్యక్తిత్వ హననం చేస్తున్నారని మండిపడ్డారు. మావిగన్, వాటికన్ అంటూ మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేయడం, తల్లి చెల్లి అంటూ కుటుంబ సమస్యలతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. చంద్రబాబు తన చెల్లెళ్లకు ఎన్ని ఆస్తులు రాసిచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. వైయస్ జగన్ గారికి సంతకాల సేకరణతో సంబంధం లేదని తెలిసి కూడా పదే పదే వ్యక్తిత్వ హననం చేసే కుట్రలు చేయడం సబబు కాదని హితవు పలికారు. చంద్రబాబు ఇప్పటికైనా తన వయసుకు తగినట్టు వ్యవహరించాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం దిగజారి వ్యవహరిస్తే భవిష్యత్తులో గట్టిగా బదులిస్తామని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ హెచ్చరించారు. వైయస్సార్‌సీపీ హయాంలో భూసర్వే చేస్తుంటే దాన్ని నమ్మవద్దని, టీడీపీ అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు చేస్తానని చంద్రబాబు ఎన్నికల్లో ప్రచారం చేశాడు. కానీ ఇప్పుడు మాత్రం తానే భూసర్వేలు చేయించినట్టు గొప్పగా ప్రచారం చేసుకుంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నాడు.

## పర్యాటక పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్

సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన రెండు రోజుల ముంబయి పర్యటన దిగ్విజయంగా ముగిసింది. పర్యటనలో భాగంగా రెండో రోజు ముంబయిలోని గ్రాండ్ హయత్ హోటల్‌లో జరిగిన 21వ హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా (ఎ×జూూా- 2026) లో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం పాల్గొని పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా కీలక చర్చలు జరిపింది.దక్షిణాసియాలోనే అతిపెద్ద హాస్పిటాలిటీ ప్లాట్‌ఫారమ్ అయిన హోటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియా వేదికగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అపారమైన అకాశాలను మంత్రి దుర్గేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనువైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పారిశ్రామిక దిగ్గజాలైన అమర్ చిత్ర కథ, శ్రేమ్ గ్రూప్, అకార్, హయత్ హోటల్స్, బ్రిగేడ్ గ్రూప్, లెమన్ ట్రీ హోటల్స్, ది ఒబెరాయ్ గ్రూప్, ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ వంటి ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులతో మంత్రి దుర్గేష్ ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ పురోగతిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను సమతుల్యంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తీరప్రాంత పర్యాటకం, ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లను బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చలు సాగాయి. ఈ పర్యటనలో కీలక ఘట్టంగా ఆలివ్ గ్రూప్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చారిత్రాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.ఈ ఒప్పందం ద్వారా సుమారు రూ. 500 కోట్ల పెట్టుబడితో రాబోయే మూడేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 2,000కు పైగా గదులు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు.

### వారు ఇచ్చిన సూచనలు నా మీద ఉన్న బాధ్యతను మరింత పెంచాయి.

ఆధ్యాత్మికంగా, సామాజికంగా దగ్గరకు తీసుకుని, సేవతో పాటు మానవ విలువలను బోధిస్తున్న మాత అమృతానందమయి, గారి ఆశీస్సులు పొందడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను.భక్తుడిగా అమ్మవారి ఆశీస్సులు పొందడానికి కేరళ రాష్ట్రంకొల్లం జిల్లాలో సముద్రం తీరానికి దగ్గరగా, ఉన్న వారి ఆశ్రమానికి వెళ్లిన నన్ను ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించి, దేశం, సమాజం, సేవా కార్యక్రమాలు, పేదల అభ్యున్నతి వంటి అనేక ముఖ్యమైన విషయాలపై సుదీర్ఘంగా చర్చించడం నాకు ఎంతో ప్రేరణనిచ్చింది. సమాజంలో మార్పు తీసుకురావాలంటే సేవాభావం, నిబద్ధత, సహనం ఎంత ముఖ్యమో వారు వివరించిన విధానం ఎంతో ప్రభావితం చేసింది.పలు అంశాలపై వారు అందించిన మార్గదర్శకాలు నాకు భవిష్యత్‌లో మరింత స్పష్టతను ఇచ్చాయి. ముఖ్యంగా, సేవలో మరింత భాగస్వామ్యం కావాలని, ప్రజలకు మరింత చేరువ కావాలని వారు ఇచ్చిన సూచనలు నా మీద ఉన్న బాధ్యతను మరింత పెంచాయి. ఈ ఆశీస్సులు, వారి మార్గదర్శనం నాకు మరింత శక్తిని, నిబద్ధతను అందిస్తాయని నమ్ముతున్నాను.అమ్మగారి ఆశీస్సులు నా జీవితానికి ఒక ఆధ్యాత్మిక బలం మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని మరింత బలపరిచే శక్తిగా నిలుస్తాయి. ప్రజలకు సేవ చేయడానికి వారు ఇచ్చిన సూచనలు నాకు మరింత బాధ్యతగా పని చేయాలనే నిశ్చయాన్ని బలపరిచాయి. నేను చేపట్టే ప్రతి అడుగులో ఈ మార్గదర్శనం నాకు దిశానిర్దేశం చేస్తుందని నమ్ముతున్నాను.మరోసారి అమ్మగారికి, వారి సేవా బృందానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## వైఎస్సార్‌ను గుర్తు చేసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్న బొత్స

మాట్లాడుతూ.. వైఎస్సార్‌ను గుర్తుచేసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. అచ్చెన్నాయుడు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని.. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు మాటలు మాట్లాడుతున్నారంటూ బొత్స మండిపడ్డారు. వైఎస్సార్ మరణంపై అచ్చెన్న దిగజారి మాట్లాడారు. ??కావాలనే వైఎస్ జగన్‌పై బురద జల్లుతున్నారని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు."వైఎస్ జగన్ మాట్లాడిన మావిగన్.. కూటమి నేతలకు నిద్రలో కూడా గుర్తుకు వస్తుంది. మావిగాన్ అంటే ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. రాజకీయ అవసరాలు కోసం అచ్చెన్నాయుడు జగన్ పై మాట్లాడుతున్నాడు. పార్టీ లేదు బొక్క లేదు అనే మాటలను మర్చిపోయావా?. దేశం గర్వించే వ్యక్తుల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒకరు. ఆయన పాదయాత్ర ముగించిన రోజు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నావు. వైఎస్సార్ మరణం వెనక జగన్ ఉన్నాడని నేను నీతో అన్నట్లు తప్పుడు మాటలు మాట్లాడతావా?" బొత్స ధ్వజమెత్తారు."మాకు వైఎస్సార్‌కు విడదీయరాని సంబంధం ఉంది. రాజకీయాలు కోసం పదవుల కోసం నీచమైన రాజకీయాలు చేయకు.. నీకు దమ్ముంటే ప్రజలకు న్యాయం చేయి. అచ్చెన్నాయుడు పదవులు కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నావు. నువ్వు వైఎస్సార్ గురించి మాట్లాడావు కాబట్టి మీడియా ముందుకు వచ్చాను. వైఎస్సార్ చనిపోయినప్పుడు వైఎస్ జగన్ అక్కడే ఉన్నారు. నేను నా భార్య క్యాంప్ ఆఫీస్ నుంచి జగన్‌ను తీసుకుని వచ్చాము. చనిపోయిన వైఎస్సార్‌ను ఎందుకు రాజకీయాల్లోకి తీసుకువస్తున్నారు.సభ్యత సంస్కారం లేని వ్యక్తి అచ్చెన్నాయుడు. మా చరిత్ర మీకు తెలుసు. మీ చరిత్ర మాకు తెలుసు. మావిగన్ అంటే అందుకు అంత ఉలిక్కి పడుతున్నారు.. మావిగన్ ఎందుకు నోరు మెదపడం లేదు. అచ్చెన్నాయుడు మాటలను ఖండిస్తున్నాను.

# నా జన్మ ధన్యమైంది.. అమరావతిని ఇక ఏ సైకో ఆపలేడు

ఇకపై ప్రతి నెలా 9వ తేదీన ఒక ప్రాంతంలో రైతులకు పాసు పుస్తకాలు అందిస్తామని సీఎం మాటిచ్చారు. 2027 మార్చి నాటికి కోటి 12 లక్షల పాస్ పుస్తకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది జులై నాటికి 32 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల జీవనోపాధిపై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. తమిళనాడు జాలర్లు ఆంధ్రా తీరంలోకి వస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ఆంధ్రా మత్స్యకారుల జీవితాలపై దెబ్బకొడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇక గత ప్రభుత్వం అన్ని వ్యవస్థల్నీ సర్వనాశనం చేసిందని దుయ్యబట్టారు.ఆంధ్రప్రదేశ్ లోనే కాదు దేశంలోనే వన్ ఆఫ్ ది బెస్ట్ బీచ్ అని, ఎంతో క్లీన్ బీచ్ కూడా అన్నారు. మున్ముందు గోవా తరహాలో సూర్యలంక బీచ్ పర్యాటకం అభివృద్ధి చెందుతుందన్నారు. సూర్యలంక బీచ్ ను మరింత సుందరంగా మారుస్తామన్నారు. ఫలితంగా ఆదాయం పెరుగుతుందని, ఉద్యోగాలు ఎక్కువ వస్తాయని తెలిపారు.ఆస్తుల కోసం తల్లీ చెల్లిని రోడ్డుకీడ్చిన వ్యక్తిని ఎవ్వరూ ఆదర్శంగా తీసుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. బాబాయ్ ను చంపి ఆ నేరం తనపై వేశాడని దుయ్యబట్టారు. అమరావతిపై కనీస సభ్యత లేకుండా జగన్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని విమర్శించారు. నాడు మూడు రాజధానులతో అయోమయం సృష్టించి.. నేడు మావిగన్ స్వరం అందుకున్నాడని, అమరావతిపై జగన్ కక్షగట్టాడన్నారు. అమరావతి విషయంలో న్యాయం, ధర్మం, చట్టం గెలిచాయని, ఇక అజేయంగా ముందుకు సాగుతుందన్నారు. ఏపీకి అమరావతిని రాజధానిని చేస్తూ.. కేంద్రం రాజముద్ర వేసిందని, ఇక దానిని ఎవ్వరూ ఏం చేయలేరన్నారు. కొందరు అమరావతిని కట్టలేమని విమర్శిస్తున్నారని, వారందరికీ చేతల్లో సమాధానం చెప్తానన్నారు. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిని హైదరాబాద్ ను తలదన్నేలా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. 1000 మంది సైకోలు వచ్చినా అమరావతి ఆగదని సీఎం స్పష్టం చేశారు.బాపట్ల జిల్లా వేమూరులో నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇదే వేదిక నుంచి గత ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ వంటి సైకోలు ఎంతమంది వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదని స్పష్టం చేశారు. అటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన తమ ప్రభుత్వ దార్శనికతను ప్రజలకు వివరించారు. అధికారుల పనితీరును సమీక్షిస్తూనే, వేమూరు నియోజకవర్గానికి పలు అభివృద్ధి పథకాలను మంజూరు చేశారు.భూమి అనేది ఆస్తి మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి జీవనాధారం, గౌరవం, భద్రత అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం ప్రజల భూములపై కన్నేసి, రికార్డులను తారుమారు చేసి, గ్రామాల్లో భూవివాదాలకు తెరలేపిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సమస్యల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. "ప్రజల ఆస్తులకు భద్రత, జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో కోటి 12 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలను పకడ్బందీగా అందించే బాధ్యత తీసుకుంటున్నాం" అని ప్రకటించారు. కరెన్సీ నోట్లకు వాడే టెక్నాలజీనే కొత్త పాస్‌బుక్‌లకు వాడుతున్నామని, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్, డిజిటల్ లాక్ వంటి సదుపాయాలతో వీటిని ఎవరూ తారుమారు చేయలేరని భరోసా ఇచ్చారు. మూడు దశల్లో ఈ-కేవైసీ ద్వారా యజమానిని నిర్ధారించుకున్న తర్వాతే పాస్‌బుక్‌లు ఇస్తున్నామని, ఈ ప్రక్రియలో ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తున్నామని వివరించారు.గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా సర్వనాశనమైందని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర విభజన కంటే దారుణమైన పరిస్థితులు గత ప్రభుత్వ హయాంలో నెలకొన్నాయని అన్నారు. "ఆడబిడ్డలకు రక్షణ లేదు, మాట్లాడాలంటే భయం. పరిశ్రమలు పారిపోయాయి, వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయి" అని విమర్శించారు. తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, వివేకానందరెడ్డి హత్య కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. "బాబాయిని చంపేసి ఆ నేరాన్ని నా మీద వేసి, నా చేతిలో కత్తి పెట్టి నరకాసుర రక్త చరిత్ర అంటూ వారి పత్రికలో రాశారు. ఇలాంటి పగటి వేషాలతో ప్రజలను ఏమార్చి గెలిచారు" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని ఒక 'సైకో పార్టీ'గా అభివర్ణించిన ఆయన, ప్రతిపక్షంలో ఉన్నా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి రాజకీయాలు రాష్ట్రానికి ప్రమాదకరమని హెచ్చరించారు.అమరావతి నిర్మాణంపై తనకున్న నిబద్ధతను చంద్రబాబు పునరుద్ఘాటించారు. 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే, గత ప్రభుత్వం రాజధానిని నాశనం చేసిందని విమర్శించారు. అమరావతి రైతులు, మహిళలు పడిన కష్టాలను గుర్తుచేసుకున్నారు. "అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అని నిన్ననే కేంద్ర ప్రభుత్వం రాజముద్ర వేసింది. అయినా ఇంకా మూడు ముక్కలాట అంటున్నారు. నీలాంటి వెయ్యి మంది సైకోలు అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు" అని చంద్రబాబు సవాల్ విసిరారు. అమరావతి కేవలం రాజధానే కాదని, హైదరాబాద్ తరహాలో సంపద సృష్టించే కేంద్రమని, దానిని పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందని, వేల కోట్లు ఖర్చు చేసి దాన్ని మళ్లీ గాడిన పెట్టి, గోదావరి పుష్కరాలలోగా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సభలోనే చంద్రబాబు అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించడం విశేషం. వేమూరు నియోజకవర్గంలో ఆర్టీసీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఇరిగేషన్ వంటి శాఖలు రాష్ట్ర సగటు కన్నా మెరుగ్గా పనిచేస్తున్నాయని అభినందించారు. అదే సమయంలో, రేషన్ పంపిణీ, వ్యవసాయం, మధ్యాహ్న భోజన పథకం, రోడ్లు, ఇసుక సరఫరా వంటి అంశాల్లో వెనుకబడిన అధికారులను వేదికపైనే నిలదీశారు. "ఇసుక ఉచితంగా ఇస్తుంటే, మీరు ప్రజలకు అందించకుండా చెడ్డపేరు తెస్తే ఎలా?" అని మైనింగ్ అధికారిని ప్రశ్నించారు. పనితీరు బాగోలేని శాఖలు వెంటనే గాడిన పడాలని, ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మరోవైపు, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని, సూర్యలంక బీచ్‌ను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.సభ ముగింపులో వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. బ్రాహ్మణ కోడూరు, కొల్లూరు వద్ద హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 25 కోట్లు, బట్టిప్రోలు-పెసర్లంక రోడ్డుకు రూ. 2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు మాత్రమే కాదు

సంకల్పంతో పని చేస్తుందని హామీ ఇచ్చారు. గురువారం రాజోలు నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ముందుగా రూ.17.33 కోట్లతో అంతర్వేదిలో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో ఈ రోజున మీ అందరి కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. జల్ జీవన్ మిషన్ నిధులతో అంతర్వేది దేవస్థానం, అంతర్వేదికర, పల్లెపాలెం, గొంది గ్రామ పంచాయతీల పరిధిలో 13 గ్రామాలకు చెందిన 30 వేల మంది ప్రజల దాహార్తి తీర్చే లక్ష్యంతో రూ.17.33 కోట్లతో నిర్మించిన సమగ్ర రక్షిత తాగునీటి సరఫరా పథకాన్ని మీ అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చాం. ఈ ప్రాజెక్టు 30 వేల మంది తీర ప్రాంత ప్రజల దాహార్తిని తీరుస్తుంది. దీని కోసం 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువును అభివృద్ధి చేసి, దానికి అనుబంధంగా 3 మిలియన్ లీటర్ల నీటి శుద్ధి సామర్థ్యం కలిగిన రాపిడ్ సాండ్ ఫిల్టర్ ప్లాంటు, వాటర్ ట్యాంక్ నిర్మించాం. ఈ ప్రాజెక్టుని అత్యంత ప్రాధాన్యతాంశంగా తీసుకుని ఈ వేసవిలోపు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేశాం. ఈ పథకం కోసం గన్నవరం కాలువ నుంచి పంపింగ్ ద్వారా నీటిని తీసుకువచ్చి చెరువులో స్టోరేజీ చేయనున్నాం.గతంలో 12 కిలోమీటర్ల దూరంలో అంతర్వేదిపాలెం రక్షిత తాగునీటి పథకం నుంచి ఈ ప్రాంతానికి తాగునీరు సరఫరా చేసేందుకు ఇబ్బందులు తలెత్తేవి. సుమారు 50 గ్రామాలు దాటి నీరు రావాల్సి ఉండడంతో ప్రజల అవసరాలకు సరిపడ తాగు నీరు అందేది కాదు. 30 ఏళ్లుగా తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చిన సందర్భంలో ప్రజలు తమ తాగునీటి వెతలు చెప్పుకొంటూ వినతిపత్రం ఇచ్చారు. ఈ రోజు ప్రారంభించిన అంతర్వేది సీపీడబ్ల్యూఎస్ పథకం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. వేసవి నీటి కష్టాలు పూర్తిగా తొలగిపోతాయి. తీర ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు గృహ అవసరాలకు వినియోగించుకునేందుకు కూడా పనికి వచ్చే పరిస్థితి లేదు. అంతర్వేది సమగ్ర రక్షిత తాగునీటి పథకం ద్వారా పూర్తి స్థాయిలో మీ అవసరాలకు తగిన విధంగా స్వచ్ఛ జలాలు సరఫరా చేసే ఏర్పాటు చేస్తాం.రూ.5 కోట్ల ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులతో గుడిమెల్లంక వద్ద ఏర్పాటు చేయనున్న 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ల ఏర్పాటు పనులు ప్రారంభించాం. ఈ పనులు పూర్తయితే గుడిమెల్లంక రక్షిత తాగునీటి పథకం సామర్థ్యం మెరుగుపడుతుంది. 29 గ్రామాల పరిధిలో సుమారు లక్షా 20 వేల మందికి పూర్తి స్థాయిలో తాగునీరు అందుతుంది. అలాగే పల్లెపండగ 2.0 కూడా ఇదే రాజోలు నియోజకవర్గం నుంచి ప్రారంభించాం. అదే రోజు శంకరగుప్తం డ్రెయిన్ సమస్యపై అధ్యయనం చేసి 35 రోజుల్లో రూ. 20.77 కోట్లతో డ్రెయిన్ ఆధునీకరణ పనులకు ముక్కోటి ఏకాదశి రోజున శ్రీకారం చుట్టాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జల్ జీవన్ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది. ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్తాం" అని చెప్పారు.అంతకుముందు ఓ.ఎన్.జీ.సీ. నిధులు రూ.5 కోట్లతో 6 మిలియన్ లీటర్ల సామర్థ్యం కలిగిన ర్యాపిడ్ సాండ్ ఫిల్టర్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఈఎన్సీ గాయత్రి పాల్గొన్నారు. మైనింగ్ వ్యవహారాలపై మంత్రి పొంగులేటి చేస్తున్న బుకాయింపులను హరీష్ రావు ఎండగట్టారు. "అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మైనింగ్ మంత్రి స్వయంగా రాఘవ కన్స్ట్రక్షన్స్‌పై అక్రమ మైనింగ్ కేసులు పెట్టామని, పెనాల్టీలు వసూలు చేశామని చెబుతుంటే.. పక్కనే కూర్చున్న పొంగులేటి ఆరోజు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని ప్రశ్నించారు. 12 రోజుల తర్వాత ఇప్పుడు తనకు ఆ మైనింగ్‌తో సంబంధం లేదని చెప్పడం కేవలం తప్పును కప్పిపుచ్చుకోవడమేనని మండిపడ్డారు.

# వైఎస్సార్ జీవితకాలం వ్యతిరేకించిన బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా ఎలా మారారు

జగన్ కేవలం వైఎస్సార్ పేరును ఉపయోగించుకున్నారో తప్ప, ఆయన ఆశయాలకు వారసుడు కాలేకపోయారని విమర్శించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చేపట్టిన 'ప్రజా ప్రస్థానం' పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు వైఎస్సార్ సాగించిన 1457 కిలోమీటర్ల పాదయాత్ర, కాంగ్రెస్‌ను రాష్ట్రంలో, దేశంలో అధికారంలోకి తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకమని ఆమె గుర్తుచేశారు. ఆనాటి పాదయాత్ర నేటి అభివృద్ధికి నిర్వచనంగా నిలిచిందన్నారు.ఈ సందర్భంగా జగన్ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "వైఎస్సార్ ఐడియాలజీ నిజంగా వైసీపీలో ఉంటే, జగన్ గారు సీఎం అయ్యి కూడా జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదు? 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైఎస్సార్ నినాదాన్ని వాడుకుంటూ, సంపూర్ణ మద్యపాన నిషేధం అని హామీ ఇచ్చి, కల్తీ మద్యం అమ్ముతూ 'ఓన్లీ క్యాష్' మాఫియా ఎందుకు నడిపారు?" అని నిలదీశారు. వైఎస్సార్ జీవితకాలం వ్యతిరేకించిన బీజేపీకి జగన్ దత్తపుత్రుడిగా ఎలా మారారని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా క్రైస్తవ మైనారిటీలపై దాడులు జరుగుతున్నా వైఎస్సార్ వారసుడిగా జగన్ ఎందుకు ఖండించలేదని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు.వైఎస్సార్ హయాంలోనే సంక్షేమానికి అసలైన అర్థం లభించిందని షర్మిల అన్నారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీ రుణాలు, 108/104 సేవలు వంటి ప్రతి పథకం ప్రజల కన్నీళ్ల నుంచి పుట్టిందేనని కొనియాడారు. వైఎస్సార్ ఐడియాలజీ బతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనేనని, ఆయన ఆశయాలు మళ్లీ కాంగ్రెస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. వైఎస్సార్ అభిమానులందరూ హస్తంతో జతకట్టాలని, ఆనాటి సంక్షేమ పాలనను మళ్లీ తీసుకొద్దామని పిలుపునిచ్చారు. "వైఎస్సార్ అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే వైఎస్సార్" అని ఆమె పునరుద్ఘాటించారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైసీపీ అధినేత జగన్‌పై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. 'మావిగన్' అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తూ, ఆయనను జోకర్‌గా అభివర్ణించారు.అమరావతి రాజధాని అంశంలో జగన్ వైఖరిని ప్రశ్నిస్తూ, మూడు రాజధానుల పేరుతో రుషికొండను ఆక్రమించారని ఆరోపించారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తైన సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పందించిన షర్మిల, జగన్ బీజేపీకి దగ్గరవుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా క్రిస్టియన్ మైనారిటీలపై దాడులు జరుగుతున్నా జగన్ స్పందించకపోవడాన్ని కూడా ఆమె ప్రశ్నించారు. వైఎస్ ఆశయాలు కాంగ్రెస్ ద్వారానే నెరవేరుతాయని ఆమె స్పష్టం చేశారు.జగన్ మావిగన్ జోకర్ అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ షర్మిల అన్నారు. రాజధాని అమరావతి విషయంలో జగన్ ప్రతిపాదనపై ఆమె ఎద్దేవా చేశారు.మూడు రాజధానుల పేరుతో రుషికొండను జగన్ మింగేశారని ఆరోపించారు.

# ప్రజలకు నేనున్నాననే భరోసా ఇచ్చిన క్షణాలవి

దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్రను గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర గతిని మార్చేసిన ఆ ఘట్టానికి నేటితో 23 ఏళ్లు నిండాయి. ఈ సందర్భంగా.. ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడానికి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఆ పాదయాత్ర.. చరిత్రనే తిరగరాసిందని జగన్ పేర్కొన్నారు. 2003 ఏప్రిల్ 9వ తేదీన ఎర్రటి ఎండలో వైఎస్సార్ మొదలుపెట్టిన పాదయాత్ర ప్రజల హృదయాల్లో ధైర్యం నింపిందని.. "నేనున్నాననే భరోసా ఇచ్చింది" అని జగన్ అన్నారు. రాష్ట్ర ప్రజలు ఆ పాదయాత్రకు మద్దతుగా నిలిచి వైఎస్సార్‌ను ముఖ్యమంత్రిగా చేసిన సందర్భాన్ని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి అయిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేసిన వైఎస్సార్.. రైతులను రాజులుగా నిలిపారని, పేదలకు, బలహీన వర్గాలకు భరోసా ఇచ్చారని జగన్ గుర్తు చేశారు.అలాగే, వైఎస్ చేపట్టిన సంస్కరణలు, పథకాలు రాష్ట్ర రూపురేఖలను మార్చేశాయని, పేద పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు, కలెక్టర్లు అయ్యేలా విద్యా అవకాశాలు కల్పించారన్నారు. సాగునీటి, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడంతో పాటు పోలవరం పనులను వేగవంతం చేసిన వైఎస్సార్ ముద్రను ఎవరూ చెరిపేయలేరని జగన్ అన్నారు. తండ్రి పాదయాత్రకు 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా.. తన ప్రయాణం కొనసాగుతుందని జగన్ ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం మూలగుమ్మి జలపాతంలో జరిగిన దుర్ఘటనలో ముగ్గురు బాలికలు ప్రాణాలు కోల్పోవడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సెల్ఫీ దిగుతూ ప్రమాదవశాత్తు జలపాతంలో పడి బాలికలు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి భవిష్యత్తు కోసం కలలు కంటున్న ఈ విద్యార్థులు ఇలా అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో వారికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో గాయపడిన మరో బాలిక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా చర్యలు బలోపేతం చేయాలని ప్రభుత్వానికి సూచించారు.కేసీఆర్ హయాంలోని పదేళ్ల వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.

# ప్రతి నేతన్నకూ 'ఉచిత విద్యుత్' అందాల్సిందే

పనిచేయాలని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ .సవిత స్పష్టం చేశారు. చేనేతల్లో ఉచిత విద్యుత్ పథకంపై అవగాహన కల్పించడానికి గ్రామ స్థాయిల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా లబ్దిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు గడువుగా పేర్కొన్నారు. విజయవాడలోని ఓ హోటల్ లో విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారుల సమన్వయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల ముందు నిర్వహించిన యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేశ్ చేనేతల కష్టాలను స్వయంగా చూశారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి సైతం చేనేత కష్టాలపై స్పష్టమైన అవగాహన ఉందన్నారు. అందుకే, అధికారంలోకి కూటమి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామని ఆనాడు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ ఎన్నికల హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకాన్ని రూ.150 కోట్ల వ్యయంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేతన్నలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, మరమగ్గం నేతన్నలకు రూ.1,860లు ఆదా అవుతుందన్నారు. విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారులు సమన్వయంతో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని మంత్రి సవిత సూచించారు. గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి, లబ్దిదారులను గుర్తించి, వారితో దరఖాస్తు చేయించాలన్నారు. ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తులకు ఆఖరు గడువు అని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపిక నిర్లక్ష్యం చూపొద్దని, పొరపాట్లు జరిగితే ఆయా జిల్లాల డీవోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి సవిత స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, లబ్ధిదారులకు చేనేత, జౌళి శాఖాధికారులు వారధిగా ఉండాలన్నారు. చేనేతలకు మేలు చేయాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఇప్పటికే చేనేతలకు లబ్ధి కలిగించేలా వ్యక్తిగత పథకాలు ప్రారంభించామన్నారు. 50 ఏళు నిండిన చేనేతలకు రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ, చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విద్యుత్, చేనేత, జౌళి శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, విద్యుత్ శాఖాధికారులు, వివిధ జిల్లాలకు చెందిన చేనేత, జౌళి శాఖకు చెందని ఏడీలు, డీవోలు పాల్గొన్నారు.విలేకరుల అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత స్పందిస్తూ, సీఎం చంద్రబాబుకు సినిమా చూపేంత సీన్ లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. పాదయాత్ర కాకపోతే జగన్ పొర్లు దండాలు చేసుకోవాలని సూచించారు. ఆయన్ను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రతిపక్షంలో అమరావతికి అంగీకరించారని, తరవాత మూడు ముక్కలాట ఆడారని, ఇప్పుడు మావిగన్ అంటూ మరో డ్రామాకు తెరతీశారని మండిపడ్డారు. అమరావతి ప్రాంత రైతులను, మహిళలను జగన్ తీవ్ర ఇబ్బందుల పాల్జేశారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్, ఆయన బ్యాచ్ ఎన్నో కుట్రలు పన్నారని మంత్రి సవిత మండిపడ్డారు. సాదరంగా ఆహ్వానించారు.

## ప్రజల సమస్య పై తక్షణమే స్పందించిన డోన్ కమిషనర్ ప్రసాద్ గౌడ్





**డోన్ టౌన్, ఏప్రిల్ 10,(సీమ కిరణం న్యూస్):** పరిసరాల శుభ్రత పాటించండి అని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ అన్నారు.స్థానిక పాత బస్టాండ్ లో మురికి కాలువ చెత్తతో నిండి మురికి నీరు రోడ్డుపైకి పారడం కమిషనర్ దృష్టి కి రాగానే అందుకు స్పందించిన ప్రసాద్ గౌడ్ వెంటనే దగ్గరుండి కాలువ ను శుభ్రం చేయించారు. పట్టణంలో ఎక్కడ మురికి నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యలు ఉంటే తన దృష్టి కి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వి కావేరి బస్సు సీజ్....



**నెల్లూరు, ఆత్మకూరు ఏఎస్ పేట ఏప్రిల్ 10(సీమ కిరణం న్యూస్) :** ఏఎస్ పేట-హైదరాబాద్ కు తిరుగుతున్న వేమూరి కావేరి బస్సును నిబంధనలకు విరుద్ధంగా తిప్పుతున్నారని ఆత్మకూరు ఎంవిఐ ఎం.రాములు ఆధ్వర్యంలోని ఎన్‌ఫోర్స్మెంట్ అధికారుల బృందం తనిచేలు నిర్వహించి సీజ్ చేసి ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. హైదరాబాద్ నుండి ఏఎస్ పేటకు వస్తున్న సమయంలో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బస్సును అదుపులోకి తీసుకున్నారు. అవసరమైన అనుమతులు మరియు నిబంధనలు పాటించకపోవడంతో బస్సుపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ రాంబాబు, గోపి నాయక్, సంధ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ రవాణా శాఖ ఆదేశించిన నిబంధనలు పాటించకుండా రోడ్లపై తిరిగే ట్రావెల్స్ బస్సులను సీజ్ చేయడం తోపాటు యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు బస్సు యజమానులు అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. బస్సు డ్రైవర్లు సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలతో బస్సులు నడపాలన్నారు..........

## ఏప్రిల్ 12న మోడల్ స్కూల్ 6 వ తరగతి ప్రవేశ పరీక్ష








**క్రిష్ణగిరి, ఏప్రిల్ 10, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం మోడల్ స్కూల్ నందు ఆరవ తరగతి ప్రవేశమునకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఏప్రిల్ 12న (ఆదివారం రోజు) ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటలకు నిర్వహించబడునని కనుక ప్రవేశ పరీక్షకు హాజరగు విద్యార్థిని విద్యార్థులు హాల్ టికెట్ మరియు ఆధార్ కార్డు, ఒక ఫోటో, పెన్ను, పరీక్ష ప్యాడ్ తీసుకొని ఉదయము 9 లోపల పరీక్షా సెంటర్ నందు ఉండవలెనని ప్రిన్సిపాల్ ఎం. నిర్మల కుమారి తెలిపారు.

## చెత్తా శుద్ధీకరణ త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారి డా. ఏ.సిరి.



**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 10 (సీమకిరణం న్యూస్):** :నగరంలోని ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణలో భాగంగా గార్గేయపురం డంప్‌యార్డులో నిల్వ ఉన్న లెగసీ వ్యర్థాలను బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా త్వరితగతిన శుద్ధి చేసి, భూభాగాన్ని పునర్వినియోగానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి దేవనగర్‌లోని మురుగు శుద్ధి కేంద్రం (ఎస్టీపీ), గార్గేయపురం డంప్యార్డును పరిశీలించారు.గార్గేయపురం డంప్‌యార్డులో సుమారు 15 ఎకరాల్లో పేరుకుపోయిన లెగసీ వ్యర్థాలపై బయో మైనింగ్, బయో రిమీడియేషన్ ప్రక్రియలను వేగవంతం చేసి, రికవర్డ్ మెటీరియల్ను శాస్త్రీయంగా వర్గీకరించి వినియోగించాలన్నారు. తదనంతరం వేస్ట్ టు ఎనర్జీ యూనిట్, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) ప్లాంట్ల స్థాపనకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, అమలు దశకు తీసుకెళ్లాలని ఆదేశించారు. దేవనగర్ వద్ద మురుగు శుద్ధి కేంద్రం నిర్వహణను స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపీ) ప్రకారం మెరుగుపరచాలని, ట్రీటెడ్ వాటర్ నాణ్యతను నిరంతరం మానిటరింగ్ చేయాలని సూచించారు. అదేవిధంగా, సంబంధిత మౌలిక వసతుల నిర్వహణ బాధ్యతలను త్వరలో పబ్లిక్ హెల్త్ విభాగం నుండి కార్పొరేషన్‌కు బదిలీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ గుర్రప్ప, డిఈ యూ.వెంకటేశ్వర్లు, ఏఈ నాగశేష, నగరపాలక ఎస్ఈ రమణమూర్తి, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు గిరిరాజ్, డిఈఈలు పవన్, ఏఈ వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

# రోగుల మెరుగైన సేవల కొరకు తక్షణ చర్యలు





### కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు

**కర్నూలు వైద్యం, మార్చి 10, (సీమకిరణం న్యూస్):** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని దయాగ్నొస్టిక్ బ్లాక్‌లో రోగుల మెరుగైన సేవల కొరకు తక్షణ ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు తెలిపారు. దయాగ్నొస్టిక్ బ్లాక్‌లో శాంపిల్ సేకరణ, శాంపిల్ నమూనా మరియు శాంపిల్ రిపోర్ట్స్ ఇచ్చే ప్రదేశంలో జనాలు భారీగా గుమిగూడటం, క్యూ పద్ధతి పాటించకపోవడం వల్ల రిపోర్టుల జారీలో జాప్యం జరుగుతున్నట్లు గుర్తించామని ఆయన పేర్కొన్నారు.ఈ క్రమంలో దయాగ్నొస్టిక్ విభాగాధిపతులతో అత్యవసర సమావేశం నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంపిల్ రిపోర్టుల సేకరణ కోసం వచ్చే వారు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేందుకు పటిష్టమైన క్యూ పద్ధతిని అమలు చేస్తున్నాము. ప్రజలు వరుస క్రమంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనివల్ల గందరగోళం తగ్గి, సేవలు వేగంగా అందుతాయన్నారు. అదే విధంగా ప్రస్తుతం గర్భిణీ స్త్రీలకు సంబంధించిన రక్త నమూనాల సేకరణ, రిపోర్ట్స్ మరియు సిబిపి లాంటి పరీక్షలు దయాగ్నొస్టిక్ బ్లాక్‌లోనే జరుగుతున్నాయి. దీనివల్ల గర్భిణీలు ఇతర రద్దీ ప్రాంతాల్లో వేచి ఉండాల్సి వస్తోంది. వారి సౌకర్యార్థం, ఈ పరీక్షలన్నింటినీ త్వరలోనే ఎంసి హెచ్ (మాతృ శిశు ఆరోగ్య) బ్లాక్‌లోనే నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాము. దీనివల్ల వారికి వేచి ఉండే శ్రమ తప్పడమే కాకుండా, సేవలు మరింత వేగంగా అందుతాయన్నారు. సాంకేతిక కారణాల వల్ల లేదా రద్దీ వల్ల రిపోర్టులు ఆలస్యం కాకుండా చూడటమే మా ప్రాధాన్యత. సిబ్బంది పనితీరును మెరుగుపరిచి, పరీక్షలు పూర్తయిన వెంటనే రిపోర్టులు రోగులకు చేరేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆసుపత్రికి వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన సేవలు అందించేందుకు మేము కట్టుబడి ఉన్నామన్నారు.


# కనీస వేతనాలు పెంచాలని అధికారులకు వినతిపత్రం అందజేత



**వెల్దుర్తి, ఏప్రిల్ 10, (సీమకిరణం న్యూస్) :** విజయవాడ శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు మూడు సంఘాలు కలిసి విజయవాడ సి ఐ టి యు ఆఫీస్ నందు విలేకరుల సమావేశంలో సంఘాల నాయకులు మాట్లాడుతూ తక్షణమే గౌరవ వేతనాలు పెంచాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మే నెల అంత టేక్ హోమ్ రేషన్ తో అంగన్వాడి చిన్నారులకు వేసవి సెలవులు ఇవ్వాలని, హెల్పర్లకు వర్కర్ల ప్రమోషన్లకు జీవో కు సంబంధించి జీవోను సవరించాలని ఈ నెల 23వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా మూడు సంఘాల ఆధ్వర్యంలో మధ్యాహ్నం నుండి సాయంత్రం దాకా నిరసన ప్రదర్శనలు చేస్తామని, తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తక్షణమే ముఖ్యమంత్రివర్యులతో మాట్లాడి వేతనాలు పెంచాలని ఈ ప్రధానమైన డిమాండ్స్ ని తక్షణమే పరిష్కరించాలని, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మేడం కి, కమిషనర్ ఆఫీసులోని జెడి మేడం కి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కి వినతి పత్రాలుయిచ్చి అనే అంశాలు చర్చించడం జరిగింది. వేసవి సెలవులకు సంబంధించి, త్వరలో ఏ సంగతి చెప్తామని, వేతనాలు పెంపు విషయం సీఎం తో మాట్లాడతానని పని భారానికి సంబంధించి ప్రిన్సిపల్ సెక్రెటరీ తో మాట్లాడతానని హెల్పర్స్ ప్రమోషన్లలో సడలింపు గురించి ప్రిన్సిపల్ సెక్రెటరీ తో మాట్లాడతానని మంత్రి తెలియజేశారు.ప్రిన్సిపల్ సెక్రెటరీ మేడం మీ సమస్యలన్నీ పరిష్కారం కోసం మంత్రితో, కమిషనర్తోముఖ్యమంత్రివర్యులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలియజేశారు. మంత్రివర్యులను ప్రిన్సిపల్ సెక్రెటరీ ని కలిసిన వారిలో లలిత,శారమ్మా ూ౫ఖజ అనుబంధం అంగన్వాడి అసోసియేషన్ నుండి, చీజ౹. సుప్రజ,రమాదేవి,గజలక్ష్మి, లక్ష్మి, నాంచారమ్మ సిఐటియు అనుబంధం అంగన్వాడి సంఘం నుండి పి.పద్మ, కె.పద్మ లు ఐఎఫ్టియు అనుబంధం అంగన్వాడి సంఘం నుండి పాల్గొన్నారు.

# డోన్ లో బాడీ బిల్డింగ్ పోటీలు







**డోన్ టౌన్, ఏప్రిల్ 10,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలో, వి స్ట్రాంగ్ ఫిట్నెస్ జిమ్ మొదటి యానివర్సరీ సందర్భంగా, మిస్టర్ తమిళనాడు బాడీ బిల్డర్ వినోద్... పట్టణ యువతకు వ్యాయామ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిస్టర్ ఇండియా బాడీ బిల్డర్ కృష్ణ చైతన్య, మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డర్ కాంత్ మరియు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ హర్షఅంజు, ముఖ్య అతిథులుగా హాజరై పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి అలవాట్లు అలవరచుకోవాలని సూచించారు. వ్యాయామం, క్రమశిక్షణ, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా కృషి, పట్టుదలతో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవచ్చని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు.

# జిల్లాలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### అందరికీ తాగునీరు అందాలి.

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.









**కర్నూలు ప్రతినిధి ఏప్రిల్ 10 (సీమకిరణం న్యూస్):** జిల్లాలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో తాగునీరు, పారిశుధ్య మిషన్ సమావేశం మరియు తాగునీటి సమస్యలు, పారిశుధ్యం అంశాల పై అన్ని మండలాల ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారుల మీద చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. కర్నూలు జిల్లాలో భూగర్భ జలాల మట్టం తగ్గిపోవడం, బోర్‌వెల్స్ తరచుగా పాడైపోవడం వల్ల త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. తుంగభద్ర డ్యామ్ నుండి జనవరి 20 వరకు నీటిని విడుదల చేయడం వల్ల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నింపుకున్నామని, మార్చి 20 వ తేదీ నుండి మళ్లీ నీటి విడుదల ప్రారంభమైనందున, ట్యాంకులను నింపుతున్నామని, ఆగస్టు చివరి వరకు నీటి కొరత ఉండదని భావిస్తున్నామన్నారు. నీటి వనరులు ఉన్నాయి, అయినా నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండి, గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాంతానికి సమానంగా నీటి సరఫరా జరగాలన్నారు. ఎక్కడైనా పక్షపాతం లేదా నిర్లక్ష్యం జరిగితే సహించబోనని కలెక్టర్ తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు సంబంధించి గ్రామాల్లో చెత్త కుప్పలు పేరుకుపోయాయని, క్రమం తప్పకుండా వాటిని పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. అదే విధంగా తాను పర్యటన కు వెళ్ళిన సమయంలో కొన్ని చోట్ల చెత్త శుభ్రం చేస్తున్నట్లు, కొన్ని చోట్ల చెత్తను అలాగే వదిలేస్తున్నట్లు గమనించామని, అలాగే కొన్ని చోట్ల తాగు నీరు వృథా అవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఒకే ప్రాంతం నుండి తాగునీరు, పారిశుధ్య నిర్వహణకు సంబంధించి పత్రికల్లో ప్రతికూల వార్తలు రెండు మూడు సార్లు వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నిర్లక్ష్యం వహించే సిబ్బందికి మూడు ఇంక్రిమెంట్లు నిలిపివేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నీరు సరఫరా చేయడం లేదని ప్రతికూల వార్తలు రాకూడదన్నారు. అదే విధంగా లీకేజీ సమస్యలు కూడా ఉండకూడదన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీ ప్రాథమిక బాధ్యత పారిశుధ్యం శుభ్రంగా ఉంచడం త్రాగునీరు సమస్యలు లేకుండా చూసుకోవడం అని, పై నుండి కింది స్థాయి సిబ్బంది వరకు ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నిన్న తాను కోసిగి కి క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళిన సమయంలో ఒక మైనర్ అమ్మాయికి బాల్య వివాహం చేస్తున్నారని విషయం తెలిసి, ఆ పెళ్లిని ఆపగలిగానన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ , సీడీపీఓ లు, వారి స్టాఫ్ ఏం చేస్తున్నారని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు? బాల్య వివాహాలను ఆపాల్సిన బాధ్యత అందరి మీద ఉంటుందన్నారు.నీటి సరఫరాలో వివక్ష చూపకూడదని, అందరికీ సమానంగా మరియు న్యాయంగా నీరు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక ఏరియాలో ఎక్కువ, మరొక ఏరియాలో తక్కువ నీరు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి ఒక్కరికీ సమానంగా నీరు ఇవ్వాలన్నారు. ఓహెచ్ఆర్ఎస్ ట్యాంక్ లపై క్లోరినేషన్ ఎప్పుడు చేశారు, బ్లీచింగ్ ఎప్పుడూ చేశారనే తేదీలు ఖచ్చితంగా రాయాలని, ఏమీ రాయకుండా ఖాళీగా ఉన్న బోర్డులు కనిపిస్తే, దీనికి బాధ్యులైన వారి మీద చర్యలు ఉంటాయన్నారు. మున్సిపల్ ఏరియాల్లో సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ సెగ్రిగేషన్ పనులు బాగానే జరుగుతున్నాయన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాలకి వచ్చేసరికి తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌గా చేయడం కనపడడం లేదన్నారు. ప్రతి ఒక్క ఎస్ డబ్ల్యూపిసి షెడ్ సరిగ్గా పనిచేసి వర్మీ కంపోస్ట్‌గా మార్చే పనులు జరగాలని డిపివో ను ఆదేశించారు. అనంతరం పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలపై మండల వారీగా సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పైప్లైన్ ల లీకేజీ లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా పరిషత్ సీఈఓ రమణా రెడ్డి, డిఎమ్హెచ్ఓ డా.కామేశ్వర రావు, ఐసిడిఎస్ పిడి విజయ, డిపిఓ భాస్కర్, డి ఆర్ డి ఎ పిడి రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన కాల్పుల మోత.. మొదలైన కాసుల కోత..

## హార్మూజ్ జలసంధి వద్ద కొత్త పంచాయతీ..!




మధ్యప్రాచ్యంలో కాల్పుల మోత తగ్గింది. కానీ కాసుల కోత మొదలైంది. హోర్ముజ్‌ను ఓపెన్ చేస్తాం.. కానీ కండిషన్స్ అప్లై అంటోంది ఇరాన్. ఇన్నాళ్లూ టోల్ ఫ్రీగా ఉండే హోర్ముజ్ జలసంధి.. ఇప్పుడు టోల్‌ఫీ జోన్‌లోకి చేర్చింది టెహ్రాన్. ఇందుకు సంబంధించిన బిల్లును ఇప్పటికే ఇరాన్ పార్లమెంట్ ఆమోదించింది. అంటే ఇప్పటి నుంచి ఏ షిప్ అయినా హోర్ముజ్ నుంచి బయటకు రావాలంటే టోల్ కట్టి బయటకు రావాలి. మధ్యప్రాచ్యంలో కాల్పుల మోత తగ్గింది. కానీ కాసుల కోత మొదలైంది. హోర్ముజ్‌ను ఓపెన్ చేస్తాం.. కానీ కండిషన్స్ అప్లై అంటోంది ఇరాన్. ఇన్నాళ్లూ టోల్ ఫ్రీగా ఉండే హోర్ముజ్ జలసంధి.. ఇప్పుడు టోల్‌ఫీ జోన్‌లోకి చేర్చింది టెహ్రాన్. ఇందుకు సంబంధించిన బిల్లును ఇప్పటికే ఇరాన్ పార్లమెంట్ ఆమోదించింది. అంటే ఇప్పటి నుంచి ఏ షిప్ అయినా హోర్ముజ్ నుంచి బయటకు రావాలంటే టోల్ కట్టి బయటకు రావాలి. అయితే అంతర్జాతీయ జలాల ఒప్పందం ప్రకారం హోర్ముజ్ జలసంధి నుంచి రవాణా చేసే ఏ నౌకలైనా టోల్ ఫీలు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ యుద్ధం నేపథ్యంలో కొత్త రూల్ పెట్టింది ఇరాన్ రాత్రి బెదిరింపులు, తెల్లారాక దేబిరింపులు అన్నట్టుగా ఉంది అమెరికా తీరు. ప్రపంచ పటంలో ఇరాన్ ఉండదంటూ నిన్న రాత్రి గర్జించిన ట్రంప్..ఇప్పుడు శాంతి ఒప్పందం పేరుతో రెండు వారాలు సీజ్ ఫైర్ ప్రకటించారు. బాగానే ఉంది కానీ, ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ వైఫల్యానికి ఇప్పుడు ప్రపంచం మూల్యం చెల్లించుకోవాలా అంటూ అంతర్జాతీయ సమాజం ఆగ్రహిస్తోంది. అయితే ప్రపంచ దేశాల అభ్యంతరాలను ఇరాన్ ఏమాత్రం పట్టించుకోవడంలేదు. టోల్ ఫీ ఎంతన్నది ఇంకా నిర్ధారణ కాలేదు కానీ, ఫీ వసూలు చేసేందుకు మాత్రం సిద్ధమైంది. దేశ ఫ్లాగ్‌ను బట్టి, నౌక రకం, అది తీసుకెళ్తున్న సరుకు, ఓడ రిజిస్ట్రేషన్ చేయించుకున్న దేశాన్ని బట్టి టోల్ ఫీ ఉండేలా చార్జ్ చార్ట్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. యుద్ధ సమయంలో ఇరాన్ కొన్ని నౌకలపై సుంకాలు విధించింది. కానీ అవి ఏ దేశాలకు చెందినవో, వాటి సంఖ్య ఎంత, ఎంత మొత్తం వసూలు చేశారనేది స్పష్టంగా లేదు. కొన్ని కథనాల ప్రకారం ఈ సుంకం 10-15 మిలియన్ డాలర్లుగా ఉంది. అయితే, ఇరాన్‌కు సుంకాలు విధించే హక్కు ఇస్తే, ఒక్కో నౌకపై సుంకం 2 మిలియన్ డాలర్లు ఉండవచ్చని పలు నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా, నౌక రకం, సరుకు, మరియు అప్పటి పరిస్థితులను బట్టి సుంకాలు మారవచ్చు. ఈ రుసుములు ప్రపంచ చమురు ధరల పెరుగుదలకు, అంతర్జాతీయ సముద్ర రవాణా నిబంధనలలో శాశ్వత మార్పులకు దారితీయవచ్చని విశ్లేషకులు హెచ్చరించారు. ఇరాన్-ఇరాక్ జాయింట్ ఛాంబర్ ప్రకారం, హోర్ముజ్ జలసంధిపై సుంకాలు విధిస్తే, ఇరాన్ ఏటా 70-80 బిలియన్ డాలర్లు సంపాదించగలదు. ఈ మొత్తంలో ఒమన్ వాటా ఎంత అనేది ప్రస్తుతం తెలియదు. ఇతర అంచనాల ప్రకారం ఈ సుంకాలు సంవత్సరానికి 100 బిలియన్ డాలర్ల వరకు ఉండవచ్చు. సూయజ్ కాలువపై సుంకాల ద్వారా ఈజిప్ట్ నెలకు 700 నుండి 800 మిలియన్ డాలర్లు సంపాదిస్తుంది. ఇరాన్ కూడా అదే విధంగా ప్రయోజనం పొందుతుందని కొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, టోల్ ఫీజును అమెరికా, అరబ్ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. అంతర్జాతీయ రూల్స్ ప్రకారం టోల్ వసూలు చేయడం ఇల్లీగల్ అంట్నున్నాయి.

## మెట్రో నగరాల్లో ఆకాశాన్ని తాకుతున్న ఇళ్ల ధరలు!

## ఇక టైర్-2, టైర్-3 నగరాలే దిక్కు!



మెట్రో నగరాల్లో ఆస్తి ధరల పెరుగుదల గృహ కొనుగోలును కష్టతరం చేస్తోంది. దీనితో పెట్టుబడిదారులు, పదవీ విరమణ చేసినవారు తక్కువ ఖర్చుతో కూడిన మెరుగైన జీవన నాణ్యత కోసం టైర్-2, టైర్-3 నగరాల వైపు మళ్లుతున్నారు. ఇండోర్, మైసూర్, విశాఖపట్నం వంటి నగరాలు తక్కువ జీవన వ్యయం, కాలుష్య రహిత వాతావరణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయి. దేశంలోని ప్రధాన మెట్రో నగరాలు అయిన ఢిల్లీ, ముంబై, బెంగళూరులలో ఆస్తి ధరలు అమాంతం పెరగడంతో గృహ కొనుగోలు చాలా మందికి అందుబాటులో లేకుండా పోతోంది. ముఖ్యంగా మధ్యతరగతి పై వర్గానికి కూడా ఇల్లు కొనడం కష్టతరమవుతోంది. ఈ పరిస్థితుల్లో పెట్టుబడిదారులు, పదవీ విరమణ చేసినవారు తక్కువ ఖర్చుతో మెరుగైన జీవన నాణ్యత అందించే చిన్న నగరాల వైపు దృష్టి సారిస్తున్నారు. మెట్రో నగరాల్లో పెరుగుతున్న జీవన వ్యయాలు, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం వంటి సమస్యలు రోజువారీ జీవితాన్ని కష్టతరం చేస్తున్నాయి. ఒకప్పుడు ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక స్థిరత్వం కోసం ప్రధాన గమ్యస్థానాలుగా ఉన్న ఈ నగరాలు ఇప్పుడు చాలా మందికి ఆకర్షణ కోల్పోతున్నాయి. ముఖ్యంగా పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన వాతావరణం కోసం ప్రజలు ఇతర ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండోర్, చండీఘర్, డెహరాడూన్, మైసూర్, భువనేశ్వర్, వారణాసి వంటి టైర్-2 నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న గమ్యస్థానాలుగా ఎదుగుతున్నాయి. ఇవి తక్కువ జీవన వ్యయం, పరిశుభ్రమైన వాతావరణం, నెమ్మదైన జీవనశైలి వంటి ప్రయోజనాలను అందిస్తుండటంతో గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయి. ఇక టైర్-3 నగరాలైన విశాఖపట్నం, రాయ్‌పూర్, ఉదయ్‌పూర్ వంటి ప్రాంతాలు కూడా భవిష్యత్ వృద్ధి కేంద్రాలుగా గుర్తింపు పొందుతున్నాయి. తక్కువ పెట్టుబడితో మంచి రాబడుల అవకాశాలు ఉండటం, మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధి ఈ నగరాల ప్రాధాన్యతను పెంచుతున్నాయి. మెట్రో నగరాల్లో ఒక 3దీఎఖ ఫ్లాట్ ధర కోటి రూపాయలకుపైగా ఉండగా, టైర్-2, టైర్-3 నగరాల్లో ఇదే ఆస్తి 30 లక్షల నుంచి 1.5 కోట్ల మధ్య లభిస్తోంది. అదనంగా ఎక్స్‌ప్రెస్‌వేలు, విమానాశ్రయాలు, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు వంటి మౌలిక సదుపాయాల విస్తరణ చిన్న నగరాలను మరింత అందుబాటులోకి తెస్తోంది. మొత్తంగా మెట్రో నగరాలపై ఆధారపడిన రియల్ ఎస్టేట్ ధోరణి క్రమంగా మారుతోంది. అందుబాటు ధర, జీవన నాణ్యత, భవిష్యత్ వృద్ధి అవకాశాల కారణంగా చిన్న నగరాలు ఇప్పుడు పెట్టుబడిదారులకు, పదవీ విరమణ చేసిన వారికి ప్రధాన ప్రత్యామ్నాయాలుగా మారుతున్నాయి.

## 2 BHK కొంటే లాభమా? 3 BHK బెటరా? పెట్టుబడి పెట్టే ముందు ఈ లెక్క చూడండి!




సొంత ఇల్లు అనేది ఒక భావోద్వేగం మాత్రమే కాదు.. అది జీవితకాల పెట్టుబడి కూడా. అయితే ఇల్లు కొనే సమయంలో చాలామంది ఎదుర్కొనే అతిపెద్ద సందిగ్ధం 2 బీహెచ్‌కే తీసుకోవాలా లేక 3 బీహెచ్‌కే తీసుకోవాలా అని. తక్కువ ధరలో వస్తుంది కదా అని 2 బీహెచ్‌కే వైపు మొగ్గు చూపాలా? లేక భవిష్యత్తు అవసరాల కోసం 3 బీహెచ్‌కే ఎంచుకోవాలా? ఏది మీకు అత్యధిక లాభాన్ని తెచ్చిపెడుతుందో ఇప్పుడు అసలైన లెక్కలతో తెలుసుకుందాం. ప్రతి ఒక్కరి జీవితంలో సొంత ఇల్లు ఒక మైలురాయి. ఆర్థిక స్థిరత్వం లభించిన తర్వాత ఇల్లు కొనే -విషయంలో చేసే చిన్న పొరపాటు భవిష్యత్తులో పెద్ద నష్టానికి దారితీయవచ్చు. కేవలం ప్రస్తుత అవసరాలనే కాకుండా, రాబోయే 10-20 ఏళ్ల అవసరాలను, రీసేల్ వాల్యూను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలి. 2 బీహెచ్‌కే, 3 బీహెచ్‌కే ఇళ్ల మధ్య ఉన్న లాభనష్టాల విశ్లేషణ మీకోసం.

**2 బీహెచ్‌కే ఇల్లు: ఎవరికి ఉత్తమమైనది?**

బడ్జెట్ ఫ్రెండ్లీ: తక్కువ ధర, తక్కువ రిజిస్ట్రేషన్ ఫీజులు మరియు తక్కువ నిర్వహణ ఖర్చులు దీని ప్రధాన బలం.

అద్దె ఆదాయం: నగరాల్లో చిన్న కుటుంబాలు, ఉద్యోగుల సంఖ్య ఎక్కువ కాబట్టి 2 బీహెచ్‌కే ఇళ్లకు అద్దెదారులు త్వరగా దొరుకుతారు.

తక్కువ పెట్టుబడి: మీరు మొదటిసారి ఇల్లు కొంటుంటే లేదా కేవలం పెట్టుబడి పెట్టి అద్దె సంపాదించాలనుకుంటే ఇది మంచి ఎంపిక.

3 బీహెచ్‌కే ఇల్లు: ఎందుకు దీర్ఘకాలిక లాభం?

అధిక రీసేల్ వాల్యూ: ఆస్తి విలువ పెరిగినప్పుడు, 2 బీహెచ్‌కే కంటే 3 బీహెచ్‌కే ఇళ్ల ధరలు వేగంగా పెరుగుతాయి. తిరిగి అమ్మేటప్పుడు భారీ లాభం వస్తుంది.

భవిష్యత్తు అవసరాలు: పిల్లలు పెద్దయ్యాక లేదా వృద్ధ తల్లిదండ్రులు మీతో ఉండాల్సి వచ్చినప్పుడు 3 బీహెచ్‌కే స్థల కొరతను తగ్గిస్తుంది. పదేపదే ఇల్లు మారే తలనొప్పి ఉండదు.

వర్క్ ఫ్రమ్ హోమ్: నేటి కాలంలో ఒక గదిని ఆఫీస్ స్పేస్‌గా మార్చుకోవడానికి 3 బీహెచ్‌కే ఎంతో అనుకూలం. ఐటీ రంగంలోని వారు ఇప్పుడు ఇలాంటి విశాలమైన ఇళ్లనే కోరుకుంటున్నారు.

గోప్యత (Privacy): అతిథులు వచ్చినప్పుడు లేదా సొంతంగా పని చేసుకోవాలనుకున్నప్పుడు అదనపు గది మీకు మరింత సౌకర్యాన్ని ఇస్తుంది.

మీకు బడ్జెట్ పరిమితులు ఉండి తక్షణ అద్దె ఆదాయమే లక్ష్యం అయితే 2 బీహెచ్‌కే ఎంచుకోండి. కానీ, మీకు ఆర్థిక స్తోమత ఉండి, భవిష్యత్తులో అత్యధిక లాభం మరియు స్థిరత్వం కావాలనుకుంటే 3 బీహెచ్‌కే కొనుగోలు చేయడం అత్యంత తెలివైన నిర్ణయం. ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. ఇంటి కొనుగోలు నిర్ణయం తీసుకునే ముందు స్థలం విలువ, చుట్టుపక్కల అభివృద్ధి మరియు మీ వ్యక్తిగత ఆర్థిక స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించండి.

## దుమ్మురేపిన స్టాక్.. ఒకే రోజు రూ.2,300 పెరిగిన షేరు ధర..

## ఇన్వెస్టర్లకు లాభాల పంట!

దేశీయ స్టాక్ మార్కెట్లలో బుధవారం ఉత్సాహం ఉరకలెత్తింది. అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ప్రకటనతో దలాల్ స్ట్రీట్ లాభాల బాట పట్టింది. రెండు వారాల పాటు సైనిక దాడులు ఆపేందుకు అమెరికా, ఇరాన్ అంగీకరించాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లలో భయాలు.. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి తొలగిపోవడంతో భారత స్టాక్ మార్కెట్లు రాకెట్‌లా దూసుకెళ్లాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ప్రకటన మార్కెట్లలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సానుకూల పవనాలతో సెన్సెక్స్, నిఫ్టీలు రికార్డు స్థాయి లాభాలను మూటగట్టుకున్నాయి. ఏప్రిల్ 8 సెన్సెక్స్ 2,946 పాయింట్లు పెరిగి 77,563 వద్ద ముగిసింది. అదే నిఫ్టీ 873 పాయింట్లు (3.78%) ఎగబాకి 23,997 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ ఒక్కరోజులోనే రూ.16 లక్షల కోట్ల సంపద పెరిగింది.

**ఫోర్స్ మోటార్స్ (Force Motors) ప్రభంజనం:**

మార్కెట్ జోష్‌కు తోడు అద్భుతమైన అమ్మకాల గణాంకాలతో ఆటోమొబైల్ దిగ్గజం ఫోర్స్ మోటార్స్ షేరు దుమ్మురేపింది. ఒక్కరోజే ఈ షేరు ధర ఇన్వెస్టర్లకు కళ్లు చెదిరే లాభాలను అందించింది. ప్రారంభ ధర: క్రితం ముగింపు రూ.19,920 కాగా, బుధవారం ఏకంగా రూ. 20,900 వద్ద ఓపెన్ అయింది. గరిష్ఠ స్థాయి: ఇంట్రాడేలో 12% పెరిగి రూ. 22,290 మార్కును తాకింది. ఇక ముగింపు: చివరికి 11.10% లాభంతో రూ. 22,131 వద్ద స్థిరపడింది. నికర లాభం: ఒక్కో షేరుపై ఒకే రోజు దాదాపు రూ. 2,211 నుంచి రూ. 2,350 వరకు పెరగడం విశేషం.

**ఎందుకీ దూకుడు?**



ఫోర్స్ మోటార్స్ షేరు ఇంతలా పెరగడానికి ప్రధాన కారణం కంపెనీ సాధించిన అమ్మకాల వృద్ధి. సేల్స్ గ్రోత్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ దేశీయంగా 36,536 యూనిట్లను విక్రయించింది. వార్షిక వృద్ధి గత ఏడాదితో పోలిస్తే అమ్మకాలు 20 శాతం మేర పెరగడం ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచింది. మార్కెట్ సెంటిమెంట్ యుద్ధ భయాలు తొలగి, చమురు సరఫరా పునరుద్ధరణపై ట్రంప్ హామీ ఇవ్వడం ఆటో రంగానికి బూస్ట్‌నిచ్చింది. ఫోర్స్ మోటార్స్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 26,450 కాగా, కనిష్ఠ ధర రూ. 8,300. ప్రస్తుతం ఈ సంస్థ మార్కెట్ విలువ రూ. 29.10 వేల కోట్లుగా ఉంది. ఇన్వెస్టర్లకు ముఖ్య గమనిక ఏంటంటే.. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. పెట్టుబడి పెట్టే ముందు నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరం.

## 18 క్యారెట్ల బంగారు ఉంగరం చేయించుకోవాలా?

## మేకింగ్ ఛార్జీలు, GSTతో కలిపి మొత్తం ఖర్చు ఎంతవుతుంది?



18 క్యారెట్ల బంగారు ఉంగరం చేయించుకోవాలా? మేకింగ్ ఛార్జీలు, GSTతో కలిపి మొత్తం ఖర్చు ఎంతవుతుందో మీకు తెలుసా? బిల్లు వేసే సమయంలో మేకింగ్ ఛార్జీలపై జ్యువెలర్‌తో బేరమాడే అవకాశం ఉంటుంది. దీనివల్ల మీరు కొంత మేర ఖర్చు తగ్గించుకోవచ్చు. మీరు నగలు.. బంగారం ధరలు మార్కెట్‌లో ఎంత హెచ్చుతగ్గులకు లోనైనప్పటికీ, బంగారు ఆభరణాల పట్ల మనకున్న మక్కువ ఎప్పటికీ తగ్గదు. మీరు కూడా ఈ రోజుల్లో 18 క్యారెట్ల (18ఖ) బంగారు ఉంగరాన్ని చేయించుకోవాలని ఆలోచిస్తున్నట్లయితే, జ్యువెలరీ షాపుకు వెళ్లేముందు దాని ధర ఎలా లెక్కిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. కేవలం బంగారం ధర మాత్రమే కాకుండా, దానిపై విధించే మేకింగ్ ఛార్జీలు (తయారీ ఖర్చులు), +ూ కూడా మీ బడ్జెట్‌పై ప్రభావం చూపుతాయి. 18 క్యారెట్ల ఉంగరం చేయించుకోవడానికి అసలు ఎంత ఖర్చవుతుందో చేసుకుందాం.

**బంగారం ధర, బరువు:**

ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం.. 18 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు సుమారు రూ.11,328 నుండి రూ.11,335 మధ్యలో ఉంది. బంగారం ధరలో వచ్చే స్వల్ప మార్పు కూడా మీ బిల్లుపై ప్రభావం చూపుతుందని గుర్తించుకోండి. మీ ఉంగరం ప్రాథమిక ధర దాని బరువు, ఆ రోజు మార్కెట్ రేటుపై ఆధారపడి ఉంటుంది. మహిళలకు శుభవార్త.. ఏకంగా రూ.50 వేలు తగ్గిన వెండి ధర..! ఉదాహరణకు: మీరు 4 గ్రాముల బరువున్న ఒక సాధారణ ఉంగరాన్ని చేయించుకోవాలనుకుంటే, గ్రాముకు రూ.11,330 చొప్పున కేవలం బంగారం ధర మాత్రమే సుమారు రూ.45,320 అవుతుంది. ఇందులో ఇంకా ఎలాంటి ఇతర ఛార్జీలు కలపలేదు.

మేకింగ్ ఛార్జీలు (Making Charges):

బంగారం అసలు ధర నిర్ణయించిన తర్వాత జ్యువెలర్లు దానిపై మేకింగ్ ఛార్జీలను విధిస్తారు. సాధారణంగా ఇవి 5% నుండి 15% వరకు ఉంటాయి. మీరు ఒక సాధారణ డిజైన్‌ను ఎంచుకుని, దానికి 10% మేకింగ్ ఛార్జీలు అనుకుంటే, మీ బిల్లుకు అదనంగా రూ.4,500 జత చేయబడుతుంది. ఒకవేళ డిజైన్ చాలా క్లిష్టంగా లేదా స్పెషల్‌గా ఉంటే ఈ శాతం ఇంకా పెరగొచ్చు.

GST, **ట్యాక్స్:**

బంగారం ధర, మేకింగ్ ఛార్జీల మొత్తంపై 3% +ూ వసూలు చేస్తారు. పైన పేర్కొన్న లెక్క ప్రకారం, దాదాపు రూ.1,400 నుండి రూ.1,500 వరకు ట్యాక్స్ రూపంలో అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

**మొత్తం ఖర్చు ఎంత అవుతుంది?**

ఈ లెక్కలన్నింటినీ కలిపితే 4 గ్రాముల బరువున్న 18 క్యారెట్ల సాధారణ బంగారు ఉంగరం మీకు సుమారు రూ.53,000 నుండి రూ.56,000 మధ్యలో పడుతుంది.

**వినియోగదారులకు ముఖ్య గమనిక:**

HUID **హాల్ మార్క్:** మీరు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు దాని నాణ్యతను నిర్ధారించుకోవడానికి ఎల్లప్పుడూ ఎఖ×ణ హాల్ మార్క్ ఉన్న నగలను మాత్రమే ఎంచుకోండి. దీని కోసం కొంచెం ఎక్కువ చెల్లించాల్సి వచ్చినా భవిష్యత్తులో అది మీకు భరోసా ఇస్తుంది.

**బేరసారాలు:** బిల్లు వేసే సమయంలో మేకింగ్ ఛార్జీలపై జ్యువెలర్‌తో బేరమాడే అవకాశం ఉంటుంది. దీనివల్ల మీరు కొంత మేర ఖర్చు తగ్గించుకోవచ్చు. మీరు నగలు కొనేముందు ఈ లెక్కలను గుర్తుంచుకుంటే, మోసపోకుండా సరైన ధరకే బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు.

## ఆధార్ కార్డులోని పేరు, డేట్ ఆఫ్ బర్త్ ఎన్నిసార్లు మార్చుకోవచ్చు..? కేంద్రం కొత్త కండీషన్స్..

ఆధార్ కార్డు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీఒక్కరికీ అవసరమైన డాక్యుమెంట్. ఇందులో వివరాలు కరెక్ట్‌గా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. వివరాలు తప్పుగా ఉంటే అనేక అవాంతరాలు ఎదురవుతాయి. అయితే ఆధార్‌లోని వివరాలను మార్చుకునే అవకాశం యూఐడీఏఐ కల్పిస్తోంది. కానీ కొన్ని పరిమితులు విధించింది. ఆధార్ కార్డు తీసుకున్నప్పుడు మీ డీటైల్స్‌లో తప్పుడు వివరాలు నమోదైతే వాటిని మార్చుకోవాల్సి ఉంటుంది. లేకపోతే కేవైసీ ధృవీకరణ ప్రక్రియలో మీరు ఇబ్బందులు పడవచ్చు. ఒక్కో ధృవీకరణ పత్రంలో ఒక్కోరకంగా వివరాలు ఉండటం సమస్యలు ఎదురవుతాయి. ఇప్పట్లో ప్రతీ పనికి ఆధార్ అనేది తప్పనిసరి అయింది. దీంతో ఆధార్‌లోని వివరాలను మార్చుకోవడం వల్ల మీకు ఎలాంటి సమస్యలు భవిష్యత్తులో ఉండవు. అయితే ఆధార్ కార్డులో వివరాలను అప్డేట్ చేసుకునేందుకు యూఐడీఏఐ కొన్ని




పరిమితులు విధించింది. వాటి వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

**పేరు, డేట్ ఆఫ్ బర్త్ ఎన్నిసార్లు..?**

ఆధార్ కార్డుల్లోని పేరు, డేట్ ఆఫ్ బర్త్‌కు సంబంధించి యూఐడీఏఐ కొన్ని కండీషన్స్ పెట్టింది. వాటిని మార్చుకునేందుకు కొన్ని పరిమితులు పెట్టింది. అంటే మీరు ఎన్నిసార్లు కావాలంటే అన్ని సార్లు మార్చుకోవడానికి కుదరదు. పేరు కేవలం రెండుసార్లు మాత్రమే మార్చుకోవచ్చు. ఇక డేట్ ఆఫ్ బర్త్ అయితే కేవలం ఒకసారి మాత్రమే అప్డేట్ చేసుకోవచ్చు. ఈ మేరకు యూఐడీఏఐ కొన్ని నిబంధనలను రూపొందించింది.

**నిబంధనలు ఇవే..**

పేరును జీవితకాలంలో రెండుసార్లు మాత్రమే మార్చుకోవచ్చు

డేట్ ఆఫ్ బర్త్ ఒక్కసారి మాత్రమే ఛేంజ్ చేసుకునే వెసులుబాటు ఉంది

లింగాన్ని ఒక్కసారి మాత్రమే అప్డేట్ చేసుకోవచ్చు

అడ్రస్ ఎన్నిసార్లు అయినా మార్చుకోవచ్చు. ఇందుకు ఎలాంటి పరిమితులు విధించలేదు

**పరిమితులు దాటిన తర్వాత..**

ఇక పరిమితులు దాటిన తర్వాత ఏదైనా పొరపాట్లు ఉండి వివరాలు మార్చుకోవాలంటే ఆధార్ రీజినల్ ఆఫీస్‌ను సంప్రదించాలి. అక్కడి అధికారులకు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. అధికారులు పరిశీలించాక అనుమతి జారీ చేస్తారు. ఇక ఆధార్‌లో మార్పులు చేయాలంటే అందుకు అవసరమైన ప్రూఫ్స్ సమర్పించాల్సి ఉంటుంది. ఇక మెయిల్ ద్వారా కూడా మీరు యూఐడీఏఐ అధికారులను సంప్రదించవచ్చు. అందుకే ఆధార్ కార్డులోని వివరాలు మార్చుకునేముందే కరెక్ట్‌గా ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవడమే మంచిది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com